క్లుప్తంగా

రాజన్నదొరతోనే నియోజకవర్గ అభివృద్ధి



సాలూరు రూరల్: నీతి నిజాయితీలకు మారుపేరైన రాజన్నదొరను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కన్వీనర్ దండి శ్రీను ఓటర్లను కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కుల రాజకీయాలు, అభిమానం అనే మాటలు పక్కన పెట్టి నిత్యం మన మధ్యనే ఉంటూ.. మనకోసం ఆలోచించే నాయకుడు రాజన్నదొరను ఎన్నుకుంటే మనకు మేలు జరుగుతుందన్నారు. ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నాటినుంచి నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. నేడు నియోజకవర్గంలో కనిపిస్తున్న రోడ్లు, వంతెనలు ఆయన చలవేనన్నారు. ఏజెన్సీలో బీటీరోడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఘనత రాజన్నకే దక్కుతుందన్నారు. ఇలాంటి వ్యక్తిని మళ్లీ ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజన్నదొరను గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.

ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా చేయాలి



అధికారులకు సూచనలిస్తున్న ఆర్‌ఓ విష్ణుచరణ్

సాలూరు: ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఐటీడీఏ పీఓ, సాలూరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి విష్ణుచరణ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను ఆయన పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాధాకాంత్

సీతానగరం: పెదంకలాం పీహెచ్‌సీలో గర్భిణులు, రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రాధాకాంత్ అన్నారు. పీహెచ్‌సీలో గురువారం గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న గర్భిణులకు అవసరమైన మందులు అందజేశారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

రోడ్డుపై కూలిన చెట్టు



రోడ్డుపై కూలిన చింతచెట్టు

సీతానగరం: ఈదురుగాలులకు మండలంలోని విశాఖ-రాయగడ అంతర్రాష్ట్ర రహదారిపై గుచ్చిమి-చిన్నారాయుడుపేట మధ్య భారీ చింతచెట్టు నేలకూలింది. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రోడ్డుపై వాహనాల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సహకారంతో ఆర్‌అండ్‌బీ శాఖ, పోలీసులు రోడ్డుపై పడిన చెట్టును క్రేన్ సాయంతో తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు. నేలకూలిన చింతచెట్టు వయస్సు 100 సంవత్సరాలు ఉంటుందని, రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు ఈ చెట్టు కింద సేదతీరేవారని స్థానికులు చెప్పారు.

పి.చాకరాపల్లిలో.. ‘సంక్షేమ’ సంతోషం



నాడు-నేడుతో రూపురేఖలు మారిన పాఠశాల



పి.చాకరాపల్లి గ్రామం



గ్రామానికి నిర్మించిన బీటీరోడ్డు

- 384 కుటుంబాలకు గాను 382 మందికి సంక్షేమ ఫలాలు
- రూ.3.53 కోట్లతో అభివృద్ధి పనులు



గ్రామ సచివాలయం

బలిజిపేట: దేశాభివృద్ధికి పట్టుకొమ్మలైన పల్లెల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పునాదులు వేసింది. ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా పలు అభివృద్ధి పనులు చేపట్టింది. మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. కుగ్రామాల్లో సైతం అభివృద్ధి, సంక్షేమ సంతకాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మండలంలోని చిన్న పంచాయతీ అయిన పి.చాకరాపల్లిలో ఐదేళ్లలో సుమారు రూ.3.53 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామం నుంచి అజ్జాడ వరకు రూ.2.80 కోట్లతో బీటీరోడ్డు నిర్మించారు. గ్రామంలో రూ.20 లక్షలతో సీసీరోడ్లు, కాలువలు, రూ.40 లక్షలతో గ్రామ సచివాలయ నిర్మాణం చేపట్టారు. ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. నాడు-నేడు నిధులు రూ.13 లక్షలతో గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారు. గ్రామంలో 384 కుటుంబాలకు గాను 382 కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది రూపాయల లబ్ధి చేకూరింది. అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయడంతో వారంతా జీవనోపాధులు పొంది నేడు కుటుంబాలతో సంతోషంగా ఉన్నారు.

సంక్షేమ పథకాలు అందాయి



ఈ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాయి. లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయడం ఇంతకు ముందెన్నడూ లేదు. ఎవరికీ డబ్బులు ఇవ్వకుండా, ఎవరి సిఫార్సులు లేకుండా అర్హత ఉంటే పథకాలు అందించారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారు.

– లక్ష్మీనారాయణ, పి.చాకరాపల్లి, బలిజిపేట మండలం

జగన్‌బాబు మంచి మేలుచేశాడు



మా కుటుంబంలో ఉన్నవారికి ప్రతీ సంవత్సరం డబ్బులు వేసి మా జగన్ బాబు మంచి మేలు చేశాడు. ఇంతకముందు నాయకులను పింఛన్ల కోసం బతిమలాడుకున్నాం. ఇప్పుడు అలాకాదు. అర్హత ఉంటే చాలు వలంటీరు వచ్చి పింఛనుకు దరఖాస్తు చేస్తున్నారు. ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు అందిస్తున్నారు.

– మరిడమ్మ, పి.చాకరాపల్లి, బలిజిపేట మండలం

పేదలంతా సంతోషంగా ఉన్నారు



మా గ్రామానికి బీటీరోడ్డు వేయడంతో రాకపోకలు సులభంగా మారాయి. గతంలో సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడేవాళ్లం. అదేవిధంగా పార్టీలు చూడకుండా గ్రామంలో ఉన్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారు. ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా పథకాలు అందించడం గొప్ప విషయం. పేదలంతా ఈ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారు.

– కె.మోహనరావు, సర్పంచ్, పి.చాకరాపల్లి, బలిజిపేట మండలం

ప్రజల ఆశీర్వాదమే మా బలం

- మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే
- ఈ సంక్షేమం, అభివృద్ధి ఇలానే కొనసాగుతుంది
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు



బలిజిపేట: అజ్జాడలో ఎమ్మెల్యే జోగారావుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

బలిజిపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజా ఆశీర్వాదమే బలమని, వారి ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి వస్తామని, జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని అజ్జాడ, మురగడాం, పి.చాకరాపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారన్నారు. మీకు మేలు జరిగితేనే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకోవడమే ప్రతిపక్షాల పనిగా మారిందని విమర్శించారు. పేదలకు మేలు జరుగుతుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని, ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, ఏపీ క్రియేటివిటీ కల్చర్ కమిషన్ చైర్మన్ వంగపండు ఉష, పార్టీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జడ్పీటీసీ ఎ.రవి కుమార్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ మెంబర్ శ్రీవాణి, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు వెంకటరమణ, ఉప సర్పంచ్ లక్ష్మణరావు, అక్కేన రామూర్తి, శ్రీనివాసరావు, జగన్నాథం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి



సీతానగరం: మరిపివలసలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు



సీతానగరం: ఎన్నికల ప్రచార ర్యాలీలో జోగారావు, నాయకులు, పార్టీ అభిమానులు



బలిజిపేట: అజ్జాడలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు

సీతానగరం: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, ఈ నెల 13 జరగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆయన్ను ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు కోరారు. మండలంలోని మరిపివలస, చిన్నారాయుడుపేట, సీతారాంపురం, గుచ్చిమి, జోగింపేట గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, బి.శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, తదితరులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న ముఖ్యమంత్రిగా కొనసాగితే ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగడంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని, రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనంలోకి పోతుందన్నారు. ప్రచారంలో ఏపీటిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్.జయమణి, డీసీసీబీ డైరెక్టర్ కృష్ణంనాయుడు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, మండల నాయకులు పార్థసారథి, ఎం.ధనంజయరావు, బి.శంకరరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంగపండు ఉష జానపద పాటలతో కార్యకర్తలతో జోష్ నింపారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని పాటలుగా ఆలపించారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించండి

- అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు
- టీడీపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- జోరువానలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్నదొర విస్తృత ప్రచారం



చినహరిజనపేటలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రాజన్నదొర ఎన్నికల ప్రచారం



10వ వార్డులో ప్రచారం చేస్తున్న పీడిక రాజన్నదొర



రాజన్నదొరకు ఘనస్వాగతం పలుకుతున్న 11వ వార్డు వాసులు

సాలూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం నడిచిందని, ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు చేరాయని, ఈ పాలన ఇలాగే కొనసాగాలంటే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర ఓటర్లను కోరారు. పట్టణంలోని 10,11,12,13,17,24,26,27,29 తదితర వార్డుల్లో గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తమ వద్దకు వచ్చిన అభిమాన నాయకుడు రాజన్నదొరకు ప్రజలు, మహిళలు పూలదండలు వేసి, హారతులు పట్టి ఆత్మీయస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయడమే జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించామని, కోట్లాది రుపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 2014లో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా చంద్రబాబు రాష్ట్రంలో రైతులు, మహిళలు, యువత, తదితర అన్ని వర్గాల ప్రజలను మోసం చేసారని ఎద్దేవా చేశారు. ఎన్నికల వేళ ప్రజలను మరలా మోసం చేయడానికి టీడీపీ నాయకులు బూటకపు హామీలతో వస్తున్నారని, వారిని నమ్మొద్దని కోరారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మమ్మల్ని, జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్పీ చింతగడదాస్, పార్టీ నాయకులు వంగపండు అప్పలనాయుడు, జర్జాపు దీప్తి, సూరిబాబు, గిరి రఘు, గొర్లె జగన్, గొర్లె మధుసూదనరావు, రాపాక మాధవరావు, అచ్చిబాబు, లింగాల దుర్గ, సింహాచలం, అప్పారావు, ఎం.కృష్ణ, బాలాజీ, గులిపల్లి నాగ, కర్రి అప్పలస్వామి, బవిరెడ్డి సత్యప్రసాద్, గొర్లె వెంకటరమణ, బలభద్ర శ్రీనివాసరావు, పిరిడి రామకృష్ణ, చొక్కాపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్ అభివృద్ధికి సహకరిస్తా..



ఆటోనగర్ వాసులతో మాట్లాడుతున్న పీడిక రాజన్నదొర

- కాలనీవాసులతో పీడిక రాజన్నదొర

సాలూరు: పట్టణంలోని ఆటోనగర్ ఏర్పాటుకు మీరే కారణమని, ఇప్పుడు ఆటోనగర్ అభివృద్ధికి కూడా కృషిచేయాలని వైఎస్సార్‌సీపీ సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొరను పలువురు ఆటోనగర్ వాసులు కోరారు. ఆటోనగర్‌కు చెందిన పలువురు గురువారం రాజన్నదొరను పట్టణంలోని ఆయన స్వగృహంలో కలిసి మాట్లాడారు. గతంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆటోనగర్‌కు స్థలం కేటాయించడంతో పాటు రోడ్డు, బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని గుర్తుచేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆటోనగర్ పక్కనుంచే బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ప్రస్తుతం ఈ ప్రాంతం శరవేగంగా వృద్ధి చెందుతోందన్నారు. పెరిగిన జనాభా, విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని ఆటోనగర్‌ను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. దీనిపై రాజన్నదొర స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆటోనగర్‌కు స్థల మంజూరుతో పాటు వసతులు అభివృద్ధి చేశానని, సీఎం స్పెషల్ గ్రాంట్స్ కింద రూ.10 లక్షలు మంజూరు చేయించగా..సమైఖ్యాంధ్ర ఉద్యమ సమయంలో పనులు చేపట్టక ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయని వివరించారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఆటోనగర్‌ను అభివృద్ధి చేస్తామని బహిరంగ సభలో హామి ఇచ్చినా, అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల తరువాత మరలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొలువుదీరుతుందని, ఆటోనగర్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని వారికి హామీ ఇచ్చారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యక దృష్టి

- డీఎంఓ డాక్టర్ టి.జగన్మోహనరావు

పార్వతీపురం టౌన్: గర్భిణుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ టి.జగన్మోమోహనరావు సూచించారు. పెదబొండపల్లి పీహెచ్‌సీని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీఎంఎస్ఎంఏ కార్యక్రమం ద్వారా గర్భిణులకు అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మాతాశిశు సంరక్షణ కార్డులో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించారు. రక్తహీనత, హైరిస్క్ గర్భిణుల ఆరోగ్య విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యాధికారులు అనూష, ధరణి, ఉషారాణి, సూపర్‌వైజర్స్ వెంకటనాయుడు, జయలక్ష్మి, తదితరులున్నారు.



మక్కువ: కొత్తకామునివలసలో ప్రచారం చేస్తున్న మావుడి రంగునాయిడు



మక్కువ: తెలగడవలసలో వైఎస్సార్‌సీపీ నాయుకుల ప్రచారం

ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉండటంతో అభ్యర్థులు ప్రచారంలో స్పీడ్ పెంచారు. పార్వతీపురం, సాలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని, మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండో ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్



సాలూరు: బాగువలసలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి



సీతానగరం: కె.ఎస్.పురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ వై.అరుణకుమారి, సర్పంచ్ విజయలక్ష్మి



సీతానగరం: కృష్ణారాయపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న సర్పంచ్ అన్నంనాయుడు, తదితరులు



పాచిపెంట: పాచిపెంటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దోల బాబ్జి, తదితరులు